# ఉగ్రత దినము

## Day of Wrath

**పాఠ్యోద్దేశము :** "పాపముండినను పైకి బహుచక్కగా" కనిపించు వ్యక్తి తీర్పు పొందునని తెలియజేయుట.

**లేఖనము :** రోమా 2:1-11.

**పదనిర్వచనములు :**

1 ఉగ్రత -(తుమోస్ - thumos) అధికమైన కోపము, లోపల ఉన్న అధిక కోపము నుండి బయటకు హఠాత్తుగా వచ్చు ఉగ్రత.

2 రౌద్రము -(ఓర్గే - orge) పగ తీర్చుకొనుటకు ఉండే మనస్సు యొక్క స్థితి. నిలిచియుండే కోపము.

3 శ్రమ -(త్లిప్సిస్ - thlipsis) ప్రాథమికముగా దీని అర్థమేమిటంటే ఆత్మపై బలవంతముగా భారము వేయునది ఏదైనా.

4 దు:ఖము -(స్టెనోకొరియా - stenochoria) తీవ్రమైన వేదన, సంకటమైన స్థలము, అట్టి పరిస్థితి నుండి కలుగు తీవ్రమైన దుఃఖము.

## పాఠము

"ఉగ్రత దినము" అనుదినమొకటి రాబోవుచున్నది. దేవుని నీతిగల తీర్పు బయలుపరచబడు దినము కూడా ఇదే. చెడు కార్యములను సాధకము చేయువారి పైన దేవుని ఉగ్రత మరియు రౌద్రము ఉంటుంది. మంచి కార్యములు చేయువారికి దేవుని బహుమానములు బయలుపరచబడును. ఏ ఒక్కరికైననూ మినహాయింపుఉండదు. మరియు ఎవరికిని అనుకూలము చేయబడదు. అనుకూలమైన బృందము లుండవు. కులములు ఉండవు. అతడు లేక ఆమె చేయు విన్నపము లెక్క చేయబడదు, ఎందుకంటే ఒకని క్రియల చొప్పున తీర్పు ఆధారపడి యుంటుంది.

నేడు ఈ లోకములో జీవిస్తున్న ప్రజలనేకమంది దేవుని గూర్చిన సత్యమును మరియు మానవాళి కొరకైన ఆయన ప్రణాళికను అడ్డగించిరి. మానవుని దృష్టికి వారు బహు చక్కగా కనిపించవచ్చు. ఈలోకము యొక్క ఐశ్వర్యములను వారు అనుభవించ గలుగుతున్నారు. మరియు వారి తోటి మానవుల చేత ప్రశంసలు పొందుతున్నారు. అయిననూ, దేవుని యొక్క త్వరిత ఉగ్రత అదృశ్యమైనదై వాస్తవముగా "ఉగ్రత దినము" కొరకు దాచబడియున్నది అని ఈ లేఖనములు మనకు స్పష్టం చేస్తున్నాయి.

ఆయన క్రొత్త నిబంధనను ఎవరైనా స్వీకరించకపోయిన యెడల వారి మీద దేవుని ఉగ్రత ఉన్నది, ఎందుకంటే దేవుడు ఒక వ్యక్తిని ఆ వ్యక్తి యొక్క దురాశలకు అప్పగించెను. ఈ ప్రజలు పొందుకొన్న లోక ఐశ్వర్యము మరియు ఘనత వలన కొన్నిసార్లు దేవుని ప్రస్తుత ఉగ్రత గమనించబడుటలేదు. అయిననూ, ఇది దురాశలతో కూడిన శరీరము యొక్క కంటితో దృష్టింపబడుచున్నదే, కాని దేవుని దృష్టితో కాదు. (1 యోహాను 2:15-17). ఆయన ప్రస్తుత ఉగ్రత భక్తిహీనులపైనున్నది. మరియు దాని ఫలితము బలహీనగుణమైయున్నది. ఆ దినమున ఆయన చూపించు ఉగ్రత మరియు రౌద్రముతో దేవుని యొక్క ప్రస్తుత ఉగ్రత చూపించు స్థితిని పోల్చినట్లయితే ఇది ఏమీ కానే కాదు. కాని ఆయన పూర్తి ఉగ్రత "ఆ దినమున" బయలుపరచబడును.

తుమోస్, ఓర్గే అను ఈ రెండు పదముల అర్థము ఏమిటంటే చెడు కార్యములను సాధకము చేయు వారందరిపట్ల అధికమైన కోపములో పగ తీర్చుకొనుటకు దేవుడు ఇప్పుడు ఉగ్రతను దాచుచున్నాడు. నీవు దేవుని యెదుట నిలబడి ఆయన నీ పట్ల కోపముతో ఉండు సందర్భమును ఊహింపగలవా? ఫలితము నిత్యశ్రమయు మరియు నిత్యదు:ఖమునై యున్నది. నరకములో ఉండుట అను దాని అర్థము ఇదే. దుష్కార్యములను చేయు వారి కొరకు ఉగ్రత దినము ఎంత భయంకరముగాఉంటుందో అర్థం చేసుకొనుటకు పదనిర్వచనములలో నాలుగు పదముల అర్థములను చదువుము. ఒక్క వ్యక్తి కూడా తప్పింపజాలడు. వారు ఏమైయున్నారో అది కాదు, లేదా వారు ఏవిధముగా ఉండాలనుకుంటున్నారో కాదు, కాని వారి క్రియలు చెడ్డవా మంచివా అనునదే తీర్పు (1 తిమోతి 5:24).

"సత్క్రియను ఓపికగా చేయుచూ, మహిమను ఘనతను అక్షయతను వెదకు వారికి" ఉన్నటువంటి బహుమానము లేమిటో మనము చూద్దాం. 7వ వచనము- వారు మహిమయు ఘనతయు సమాధానముతో కూడిన నిత్యజీవమును పొందు కుంటారు (10వ వచనము). పదవ వచనము నిత్యజీవము యొక్క వివరణను ఇస్తుంది. క్రైస్తవులు మనమిప్పుడు వెదకుదానిని పొందుదురు. 7వ వచనములో మనము వెదకిన దాని నుండి ఒక్క పదము మాత్రమే మారినట్లుగా గమనించండి, దానిని 10వ వచనములో చూడుము. మనము ఇప్పుడు అక్షయతను వెదకుతాము మరియు అప్పుడు సమాధానమును పొందుకుంటాము.

మంచి చెడులను గూర్చిన తెలివిని మానవాళి పొందిన తరువాత మన యౌవన దశలో మన ఆత్మకు మరియు మన శరీరము యొక్క కోరికలకు మధ్య పోరాట ముంటుంది (గలతీ. 5:16). మన అక్షయమైన శరీరములో ఆత్మ ఉంచబడినప్పుడు క్రైస్తవుల కొరకు సమాధానము వచ్చును9 (2 కొరింథీ. 5:1-5). మన భౌతిక దేహములలో జీవించునంతకాలము దురాశకు

లోనగు మన అవకాశమును నిద్రావస్థలో నుంచుటకు మనము పోరాడవలసియున్నది. దురాశకు సంబంధించిన అవకాశము కొరకు మనము ఏర్పాట్లు చేసుకుంటే మనము పాపమును ఎక్కువగా ఇష్టపడుచున్నాము (యాకోబు 1:13-15). మనము పాపము చేసినట్లయితే మనల్ని మనము ఖండించుకొనుటకు మన మంచి చెడుల తెలివిని మన మనస్సాక్షితోపాటు ఉపయోగిస్తాము. "ఆదాము నందు" ఉన్న మన దేహములలో మనము జీవించునంతకాలము ఈ ఒత్తిడితో తప్పక జీవించవలెను.

మన లేఖన భాగము ప్రకారము, రెండు వర్గాల వారు మాత్రమే ఉన్నారు: మంచి చేయుటలో ఓపిక కలిగినవారు మరియు మంచి చేయుటలో స్వార్థముతో కూడినవారు. స్వార్థముతో కూడినవారికి హెచ్చైన గౌరవములను సాధారణముగా ఈ లోకతత్వము తెస్తుంది. మనము దీనిని అర్థం చేసుకొనగలము మరియు లోకమే జీవితానికి సమస్తము అయితే దీనితోనే వెళతాము. తన సృష్టికర్తకు సంబంధించిన సత్యమును అడ్డగించిన వ్యక్తి అతడు/ఆమె ఈ లోకమే సమస్తము అని అనుకొనును. వారు అక్షయమగు దానిని శాయశక్తులా వెదకుతున్నాడు. అయిననూ, బైబిలు గ్రంథములో బయలుపరచబడిన దేవుని గూర్చిన సత్యమును వారు అంగీకరించి నప్పుడు, జీవించుట కొరకైన వారి ఉద్దేశమును గూర్చిన సత్యమును కూడా వారు తెలుసుకొందురు.

యేసుక్రీస్తు వలె వ్యక్తిత్వములను అభివృద్ధి పరచుకొనుటయే మానవజాతి ఉద్దేశము మరియు దేవునితో నిత్యము జీవించుటయు మన ఉద్దేశము. దేవుని క్రమశిక్షణలో ఆయన రాజ్యము కొరకు కుమారులను అభివృద్ధి పరచుటకు శ్రమల చేత సాధకము చేయబడిన వారికి ఘనత మరియు మహిమ అను స్థితి వచ్చును (హెబ్రీ. 12:4-13). వారు జీవితములో ఒక సవాలును స్వీకరించి దానికి సమానముగా మారిపోయిన వెంటనే మహిమ వస్తుంది. క్రొత్త అక్షయమగు శరీరములలో మహిమను, ఘనతను మరియు సమాధానమును అనుభవించుటయే క్రైస్తవుల గురియైయున్నది. ఇది దేవునితో పాటుగా ఉండేది. ఇదే నిత్యజీవము.

కాని ప్రస్తుత కాలములో ఏమి జరుగుచున్నది? జవాబు: క్రైస్తవులు ఇప్పుడు శిక్షణలో ఉన్నాము. మనము ఓపిక కలిగి మంచి కార్యములను చేసిన యెడల యేసు వలె అభివృద్ధిని పొందెదము. మహిమలో కుమారుల కొరకు ఉన్న వ్యక్తిత్వములను అభివృద్ధి పరచుటకు మంచి కార్యములను సాధకము చేయడమనేది దేవుని శిక్షణా అభ్యాసమైయున్నది. బలమైన గుణాన్ని అభివృద్ధిపరచుకొనుటకు కేవలం మంచి కార్యముల సాధకము మాత్రమే మార్గము. మనము ప్రేమిస్తాము (క్రియ) ప్రేమయై యుండుట (నామవాచకము). దేవుడు ప్రేమయైయున్నాడు (1 యోహాను 4:16).

దేవుని గూర్చిన సత్యము క్రైస్తవులకు తెలుసు; అయిననూ, తీర్పు దినమున ఆయన ఉగ్రత రౌద్రము కొంతమంది క్రైస్తవుల మీద కూడా ఉంటుంది. ఎందుకంటే వారు మంచి కార్యములను సాధకము చేయలేదు (లూకా 8:14). మంచి కార్యములు అనునవి ఆరోగ్యకర ఉద్రేక వైఖరుల నుండి వచ్చును. అవి హృదయము యొక్క స్థితిని బయలుపరచును. మంచి కార్యములు చేయుట అనునది ఆరోగ్యకరమైన వాంఛలను (మంచి హృదయములను) వృద్ధి చేసుకొనుటకు సహకరించును.

తీర్పుదినమునకు సంబంధించిన సందర్భము లేఖనములో ఉన్న చోట "కృప" అను పదము లేకపోవుటను మనము తప్పక గమనించవలెను. కనికరము చూపిన వారికి కనికరము చూపబడును (యాకోబు 2:13).

## చర్చ కోసం ప్రశ్నలు

1 ఉగ్రత దినమును వివరించుము.

2 తీర్పు దినమున చర్చ జరుగు అంశము ఏమైయుండును? కృపను గురించి చర్చ జరుగుతుందా లేదా క్రియలను గూర్చి చర్చ జరుగుతుందా?

3 ఎందుకని నేడు కొంతమంది ప్రజలు "పైకి బహు చక్కగా" ఉన్నట్లు కనబడు తుంది?

4 "పైకి బహుచక్కగా" ఉన్నట్లు కన్పిస్తున్న వారి పట్ల దేవుని మనస్సులో ఏమి జరుగుతుందో వివరించుము.

5 నేడు, సత్యమును అడ్డగించిన ప్రజల మీద దేవుని ఉగ్రత ఎలా వ్యక్తమవుతుంది?

6 దుష్కార్యము చేయువానిపై దేవుని ఉగ్రత యొక్క ఫలితములు తీర్పు సమయములలో ఎలా ఉంటాయి?

7 తీర్పు దినమున మన సంస్కృతిననుసరించి మనమేమైన్నామో లేదా ఏమై యుండ బోతున్నామో అనునది పరిగణించబడుతుందా?

8 ఈ జీవితములో వారికున్న తలంపులను బట్టి ఈ పాఠములో రెండు వర్గాల ప్రజలుగా వర్గీకరించబడిన వారెవరు?

9 మంచి చేయువారికి బహుమానములేమిటి?

10 సత్యమును స్వీకరించువారికి గురి ఏమిటి?